www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 26 ఏప్రిల్ 2023
4
చిత్తూరు

నేడే జగనన్న వసతి దీవెన

30,912 తల్లుల ఖాతాల్లో రూ.33.29 కోట్లు జమ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న వసతి దీవెన క్రింద 34,133 మంది అర్హులైన విద్యార్థుల 30,912 తల్లుల ఖాతాలకు రూ.33,29,35,000 జమ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీన బుధవారం అనంతపురం జిల్లా నార్పల నుంచి రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జగనన్న వసతి దీవెన కింద ఆర్థిక లబ్ధిని కంప్యూటర్‌లో బటన్ నొక్కి ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

ఆర్‌బికెల ద్వారా..

మామిడి రైతులకు అవగాహన

మామిడి పరిశ్రమల యజమానుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పక్వానికి వచ్చిన మామిడి పంటను మాత్రమే దశల వారీగా కోయాలని, తద్వారా ఒకేసారి దిగుబడి ఎక్కువ కాకుండా రైతులకు సరియైన ధర అందేందుకు అవకాశం ఉంటుందని, ఉద్యానశాఖ కమీషనర్ ఎస్ఎస్.శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో ఉద్యానశాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్‌తో కలసి జిల్లాలో మామిడి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మామిడి రైతులు, గుజ్జు యజమానులతో విడివిడిగా సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో మామిడి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మామిడి రైతులు, గుజ్జు పరిశ్రమల యజమానులతో చర్చించి వారికి గల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా ముందస్తుగా సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో పండించే తోతాపురి రకానికి ఎక్కువ ప్రాధాన్యత కలదని, ఈ రకానికి సంబంధించిన గుజ్జుకు కూడా ఎక్కువ డిమాండ్ ఉన్నందున రైతులందరూ ఒకేసారి పక్వానికి వచ్చినా రాకపోయినా పంటను కోయడం ద్వారా అధిక దిగుబడి కారణంగా ధరలు తగ్గే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఈ అంశాన్ని దష్టిలో ఉంచుకుని పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే దశల వారీగా కోయాలని, తద్వారా రైతుకు సరియైన ధర పొందేందుకు అవసరం ఉంటుందని తెలిపారు. శాఖాపరంగా రైతులకు అవసరమైన సాంకేతిక సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, ఈ అంశానికి సంబంధించి ఇప్పటికే జిల్లాలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ మొదటి వారం నుండి తోతాపురి రకం పంట కోయడం ప్రారంభం అవుతుందని, ఈ రకానికి ఎక్కువ గిరాకీ ఉన్నందున జిల్లాలో ఎక్కువ భాగం మామిడి పంటపై రైతులు ఆసక్తి చూపారని, రైతులకు సరైన ధర వచ్చేందుకు రైతులు కూడా అధికారుల సూచనలను, సలహాలను పాటించాల్సిన అవసరం కలదని తెలిపారు. ఈ సీజన్‌లో ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా కలదని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1,08,428 హెక్టార్లలో 5,86,563 మెట్రిక్‌టన్నుల మామిడిపంట దిగుబడి అవుతుందని, ఇందులో తోతాపురి, నీలం, ఖాదర్, బెనిషా, సిందూర, లాల్‌బాగ్ రకాలను పండించడం జరుగుతున్నదని, ఒక ఎకరా సాగుకు దాదాపు రూ.30వేలు ఖర్చు అవుతుందని, 31 గుజ్జు పరిశ్రమలు కలవని, 3,64,640 మెట్రిక్ టన్నుల ప్రాసెసింగ్ కెపాసిటీ అని, మామిడి పంటకు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని హార్టి కల్చర్ డిడి మధుసూదన్ రెడ్డి వివరించారు. అనంతరం రైతు నాయకులు మాట్లాడుతూ పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలని, ధర నిలకడగా ఉండేలా ధరల నిర్ణయ కమిటీని ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ధరల వివరాలను ప్రదర్శించాలని, మామిడి పంటకు ఇన్స్యూరెన్స్ అందేలా చూడాలని రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని, టిటిడి వారు మామిడి జ్యూస్‌ను కొనుగోలు చేసేలా, ఉపాధి హామీ పనులకు ఈపంట సాగును అనుసంధానం చేయాలన్నారు. అలాగే అధిక దిగుబడి సాధించేందుకు అవసరమైన మెళకువలు సంబంధించి రైతులకు అవగాహన సదస్సులను విరివిగా నిర్వహించాలని, గుజ్జు పరిశ్రమల యజమానులు పంట కొనుగోలు కు సంబంధించిన బకాయిలు త్వరగా రైతులకు ఇవ్వాలని మామిడి రైతులు జయచంద్ర చౌదరి, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగేశ్వర రాజు, జగదీశ్ రెడ్డి, వేణు, వాసు, భాస్కర్, తదితరులు కోరారు. జిల్లాలో గుజ్జు పరిశ్రమలకు అవసరమైన మామిడి పండ్లను క్రషింగ్ మొదటి దశలో కష్ణా జిల్లా నుంచి దిగుబడి చేసుకోవడం జరుగుతుందని, జిల్లాలో సీజన్ మొదలైన వెంటనే జిల్లాలో పండే మామిడి పంటను మాత్రమే క్రషింగ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మామిడి పంటకు డిమాండ్ లేని సందర్భంలో కూడా రైతులకు గుజ్జు పరిశ్రమల వారు మంచి ధరను ఇవ్వడం జరిగిందని, రైతులు నష్టపోకుండా పంటను ఇతర రాష్ట్రాలకు పంపకుండా, ఆర్థికభారాన్ని భరించి కొనుగోలు చేయడం జరిగిందని, ర్యాంప్‌లు నిర్వహణలో లోటు పాట్లను కొలతలు, తూనికల శాఖ అధికారులను సమన్వయం చేసుకుని సరిద్దిద్దాలని గుజ్జును ఎగుమతి చేసేందుకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని గుజ్జు పరిశ్రమల యజమానులు గోవర్ధన్ బాబీ, బాబురెడ్డి, చంద్రశేఖర్, అమరనాథ్, శివకుమార్, బషీర్, సమీర్ శర కోరారు. ఈసమావేశంలో తిరుపతి, అన్నమయ్య ఉద్యాన శాఖాధికారులు దశరథ రామిరెడ్డి, రవిచంద్ర బాబులు, హార్టి కల్చర్ ఏడీ కోటేశ్వర రావు, హార్టికల్చర్ శాఖ అధికారులు, రైతులు, గుజ్జు పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌లో

హాట్‌స్పాట్‌గా చిత్తూరు జిల్లా

- నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి
- నెలవారీ నేరసమీక్షలో ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వేసవి సెలవుల్లో ప్రతి ఇంటికి రక్ష హౌస్‌మానటరింగ్ సిస్టమ్‌ను ఉపయోగించుకొనే విధంగా ప్రజలను చైతన్య పరచాలని జిల్లా ఎస్పీ వై.రిషాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన నేరసమీక్షా సమావేశంలో పోలీస్ అధికార్లను ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసింగ్ స్కిల్ప్, విజిబుల్ పోలీసింగ్ పెంచే విధంగా పనిచేయాలని, ప్రజలతో సామరస్యంగా, సఖ్యతతో చట్టంపై గౌరవం పెంపొందేటట్లు మెలగాలని అన్నారు. ఎర్రచందనం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణ నేరస్తులపై ఉక్కుపాదం మోపాలని, పిడి యాక్టులు ప్రయోగించాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేకశ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే లోన్‌యాప్ వలలో అమాయకులైన ప్రజలు చిక్కకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గే విధంగా నివారణకు మెరుగైన చర్యలు చేపట్టాలని, ఎన్ఫోర్స్మెంట్ పెంచి చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యక్రమాల అడ్డుకట్ట వేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి కఠినచర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వాహనాలను త్వరితగతిన వేలంవేయాలని ఆదేశించారు. మహిళా పోలీసులచే మహిళలకు, విద్యార్థినులకు సమాజంలో జరిగే నేరాలపట్ల, సైబర్ క్రైమ్‌లపై అవగాహన సదస్సులు నిర్వహించి వారిని చైతన్య పరచాలన్నారు. బీట్ వ్యవస్థ శాంతిభద్రతల పరిరక్షణ చేస్తూ, నేర నివారణ చేయాలన్నారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఎస్పీ జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్, 102కేసులు, సైబర్ నేరాలు, ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్, రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేరనియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. ఇతర క్రైమ్‌లతో పోలిస్తే సైబర్ క్రైమ్ నేరాలు ప్రతి ఏటా 14శాతం పెరుగుతున్నాయని, ఇంకా చాలా సైబర్ నేరాలు పోలీసుస్టేషన్‌లో నమోదు కావడం లేదని, దానికి కారణం చాలా ఉన్నాయని, నగదు తక్కువ పోవడం వల్ల అనవసరంగా ఎందుకు కేసు పెట్టడం అని ఆలోచించి ముందుకు రావడం లేదని తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా ఎక్కువ నగదు పోగొట్టుకున్నప్పుడే కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. బలమైన ఆర్థిక సైబర్ మోసాల యంత్రాంగాన్ని సష్టించడం కొరకు మెసేజ్‌లు, టెలిగ్రామ్ మెసేజింగ్, వాట్సాప్ మెసేజింగ్, వెబ్‌సైట్‌లు, మొబైల్ యాప్‌లు, చెల్లింపు గేట్‌వేలు, కంపెనీలు, బ్యాంక్ ఖాతాలు, క్రిప్టోకరెన్సీ మొదలైనవి ఉపయోగించబడుతున్నాయని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి

మొదటిదశలో 134 గ్రామాలకు సర్వేరాళ్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, నిర్ణయించిన కాలపరిమితి మేరకు పనులను పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం సాయంత్రం జాయింట్‌కలెక్టర్ పలమనేరు నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 75 రోవర్లు పనిచేస్తున్నాయని, ఈ మొత్తం రోవర్లతో సర్వే రాళ్ల నాటే ప్రక్రియ పూర్తిచేసి మిగతా కార్యక్రమాలు పూర్తి చేయాలని అన్నారు. రెండవ దశకు సంబంధించి రీసర్వే పనులు జరుగుతున్నాయని, ఆయా గ్రామాలలో రోవర్లతో పని మినహా వేరే పనులు పూర్తి చేయాలన్నారు. మొదటిదశ గ్రామాలలో ఇప్పటి వరకు 60,000 సర్వే రాళు నాటడం జరిగిందని, మరో 36,000 రాళ్లను నాటే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు మొత్తం 284 గ్రామాలకు సంబంధించి ఓఆర్ఐ షీట్లు రావడం జరిగిందని, రీసర్వే పనులు వివిధ దశలలో జరుగుతున్నాయని తెలిపారు. సర్వే పనుల గురించి డిఆర్ఓ రాజశేఖర్, తహశీల్దార్లు, డిఐలు, సర్వేయర్లతో చర్చించారు.

ఉద్యానవన స్థలానికి ఫెన్సింగ్ వేయండి

రోడ్డు డివైడింగ్ పనులను పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: దుర్గానగర్ కాలనీలోని నగరపాలక సంస్థ ఉద్యానవనం కోసం కేటాయించిన స్థలానికి సత్వరం ఫెన్సింగ్ వేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్‌తో కలిసి దుర్గానగర్ కాలనీలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఉద్యానవనం కోసం కేటాయించిన స్థలం ఆక్రమణలకు గురికాకుండా సత్వరం ఫెన్సింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. డిబ్లాక్‌లో కల్వర్టర్, మేజర్ డ్రైన్లను పరిశీలించారు. జేసీబీ సాయంతో డ్రైన్లను సత్వరం శుభ్రం చేయించాలని ఆదేశించారు. పలువీధుల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కమిషనర్ గాంధీ విగ్రహకూడలి వద్ద పలమనేరు రోడ్డులో జరుగుతున్న డివైడర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను నాణ్యతగా, వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఏసీపీ రామకష్ణుడు, అధికారులు, వార్డుకార్యదర్శులు పాల్గొన్నారు.

సైబర్ అలర్ట్

వ్యక్తిగత సమాచారం ఎవ్వరికీ ఇవ్వొద్దు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మీ వ్యక్తిగత సమాచారంతో పాటు మీ వేలిముద్రలను తరచుగా సమాచారం నిమిత్తం ఎవరికైనా ఇస్తుంటారా..! అయితే మీ ఖాతా ఖాళీ అయ్యే అవకాశం ఉంది జాగ్రత్త..! ఎందుకంటే ఈమధ్య కాలంలో సైబర్ నేరగాళ్లు వేలిముద్రలను ఆధారంగా చేసుకొని ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఈ తరహా మోసంలో మొదటగా సైబర్ నేరగాళ్లు మీ వ్యక్తిగత వివరాలను అనగా ఆధార్ కార్డు వివరాలు, మీ బ్యాంకు ఖాతా వివరాలు, మీ వేలి ముద్రలను వివిధ మార్గాల ద్వారా సేకరిస్తారు. ఆ విధంగా సేకరించిన మీ ఖాతా, వేలిముద్రల వివరాలను ఉపయోగించి మీఖాతా నుంచి డబ్బులను డ్రా చేసుకుంటున్నారు. ఈ విధమైన డబ్బును డ్రా చేసే పద్ధతినే ఎఈపిఎస్ అంటారు. ఆధార్ సమాచారంతో మన ఖాతాల్లోని డబ్బులు ఇతరు ఖాళీ చేయడం అని అంటారు. ఈ ఎఈపిఎస్ ద్వారా డబ్బులను పొందటం కోసం మీ ఖాతాకు లింకు అయినటువంటి ఆధార్ కార్డు వివరాలతో పాటు మీ వేలి ముద్రలు అవసరం. ఈ ఎఈపిఎస్ విత్‌డ్రా సౌకర్యాన్ని కేంద్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైతే ఏటిఎం సౌకర్యం అందుబాటులో ఉండదో ఆ ప్రాంతాలలో నగదును ప్రజలు తీసుకోవడం కోసం కల్పించారు. ఈ రకంగా నగదును రూ.10,000ల లోపు మన సౌకర్యం నిమిత్తం డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ఈ రకంగా బ్యాంక్ ఖాతాను బట్టి ఎన్నిసార్లయినా సైబర్ నేరగాళ్లు ఈ సౌకర్యాన్ని వినియోగించి ఖాతాదారుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

1. బ్యాంక్ ఖాతాకు ఇచ్చిన ఆధార్ కార్డు ప్రూఫ్ స్థానంలో ఇతర ఐడి ప్రూఫ్‌ను ఇవ్వండి.
2. తరచుగా మీ ఖాతా బ్యాలెన్సును చెక్ చేసుకోండి.
3. వ్యక్తిగత సమాచారాన్ని, వేలిముద్రలను అనవసరంగా ఇవ్వకండి.
4. మీకు ఆధార్ ద్వారా డబ్బు ఉపసంహరణ అవసరం లేదు అనుకుంటే మీరు వెంటనే మీ బ్యాంక్‌కి వెళ్లి మీఖాతాకి ఉన్నటువంటి ఆధార్ ద్వారా డబ్బు డ్రా చేసుకునే ఆప్షన్ డిసేబుల్ చేపించుకోవాలి.
5. మీ ఆధార్ కార్డు నెంబర్ ద్వారా బయోమెట్రిక్‌ను లాక్ అన్‌లాక్ చేసుకోవచ్చు.
6. రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి మొబైల్‌కు వచ్చిన ఓటీపీ చేయాలి. ఆధార్‌ను లాక్ చేసుకోవాలని పోలీస్‌శాఖ సూచిస్తోంది. బ్యాంకులు, సమీపంలోని మీసేవా లేదా ఇంటర్నెట్ సెంటర్‌లలో ఆధార్‌ను లాక్ చేసుకోవచ్చు. మీ బ్యాంకు అకౌంట్‌కు మీ ఆధార్ కార్డు లింక్ అయ్యిందా లేక వేరే ఆధార్ నెంబర్ లింక్‌లో ఉందా అని ఒకసారి బ్యాంకులో చెక్ చేసుకోవాలి. వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలి. ఎవరైనా ఈవిధంగా మోసపోతే సైబర్‌క్రైం.గౌర్నమెంట్.ఇన్ లేదా 1930 కు ఫిర్యాదు చేయాలి.

విభిన్న ప్రతిభావంతులకు సహాయ సహకారాలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విభిన్న ప్రతిభావంతులకు పూర్తి సహాయ సహకారాలు అందివ్వాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన విభిన్న ప్రతిభావంతులు, వయో వద్దుల సంక్షేమశాఖకు సంబంధించి వికలాంగుల సంక్షేమం నూతనంగా విడుదల చేసిన జిఓ ఎంఎస్ నెంబర్ 13 మేరకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు, జిఓలోని నిబంధనల అమలుకు సంబంధించి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, విభిన్న ప్రతిభావంతులు, వయో వద్దుల సంక్షేమ శాఖ ఏడి శ్రీనివాస్, వివిధ సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యం గల వ్యక్తులు ఎటువంటి వివక్షత లేకుండా, హక్కులను పొందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయం, స్కూల్‌లలో వివక్షత రహితమైన పరిసరాలు కల్పించుటకు కషి చేయాలని తెలిపారు. ప్రతి కార్యాలయంలో వికలాంగుల సంక్షేమం కొరకు ఒక కాంపిటెంట్ అథారిటీ నియామకం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు సామాజిక భద్రత, విద్య, ఉపాధి, తదితర రంగాలలో వారికి గల అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలు, పరిశ్రమలలో చదువుకుంటున్న, పనిచేస్తున్న విభిన్న ప్రతిభావంతుల శాతం వివరాలను సేకరించాలని డీఈఓ, పరిశ్రమల శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యాలయం వద్ద ర్యాంప్‌లు ఏర్పాటు చేసేలా సహాయ సంచాలకులు కషి చేయాలన్నారు. సమావేశంలో డీఈఓ విజయేంద్రరావు, ఐసిడిఎస్, మెప్మా పిడిలు నాగశైలజ, రాధమ్మ, ఎల్‌డిఎం శేషగిరిరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్, వివిధ సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

బాల్యవివాహాలు అరికట్టడం, బాలకార్మిక చట్టం అమలు చేయడం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ముఖ్య ఉద్దేశ్యమని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ ఆర్‌జి.ఆనంద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్ బి అతిథి గహంలో జాతీయ బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ తదితర అంశాలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారుల నుండి నివేదికను సేకరించి కమిషన్‌కు నివేదించడం జరుగుతుందన్నారు. తద్వారా కమిషన్ బాల్యవివాహాలు, చైల్డ్‌లేబర్‌పై రూపొందించిన నిర్ణయాలను జిల్లాయంత్రాంగంకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దిశా పోలీస్ స్టేషన్‌ను సందర్శించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కమిషన్‌కు సంబంధించి బెంచ్‌లను ఏర్పాటు చేసి ఫిర్యాదులను నేరుగా స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. బాల్యవివాహాలు, చైల్డ్ లేబర్ పై నిరంతర పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

బొప్పాయి పంటపై ఏనుగుల దాడి

బిందు సేద్యం పరికరాలు, బోరు పైపులు ధ్వంసం

ఏనుగుల దాడిలో ధ్వంసమైన బిందు సేద్యం పరికరాలు

ప్రజాశక్తి -సోమల: మండలంలోని ఆవులపల్లె పంచాయతీ సబ్‌స్టేషన్ ఎదురుగా సోమలకు చెందిన మహబూబ్బాషా ఆరు ఎకరాలలో బొప్పాయి సాగు చేశారు. సోమవారం రాత్రి మూడు ఏనుగులు బొప్పాయి పంటపై దాడిచేసి బోరు పైపులను బోరును ధ్వంసం చేసి బిందు సేద్యం పరికరాలను తొక్కివేసి పివిసి పైపులను విరిచివేశాయి. మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన మహబూబ్బాషా పరిస్థితిని గుర్తించి అటవీ శాఖ అధికారులకు విషయాన్ని చేరవేశారు. ఈప్రాంతంలో నిత్యం ఏనుగుల సంచారం పంట పొలాలపై దాడులు కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏనుగుల దాడిలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

చంద్రబాబు, లోకేష్ దిష్టి బొమ్మలను దగ్ధం చేయడంపై

టిడిపి నాయకుల నిరసన

పలమనేరులో..

ప్రజాశక్తి- పలమనేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ దిష్టిబొమ్మలను సోమవారం వైసిపి నాయకులు దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ పలమనేరు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు నిరసన తెలియజేశారు. పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్‌సర్కిల్ వరకు శాంతియుతంగా ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేసేందుకు నాయకులు పూనుకున్నారు. అయితే అధికారపార్టీ నేతల దిష్టి బొమ్మలు తగలబెడుతారన్న విషయం తెలుసుకున్న పోలీసులు పెద్దఎత్తున పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన తెలియజేసేందుకు అనుమతి లేదంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. శాంతియుతంగా ర్యాలీ చేసేందుకు అనుమతించాలని నాయకులు కోరినా పోలీసులు నిరాకరించడంతో నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ పార్టీ కార్యాలయం వద్ద పోలీసు వలయాన్ని చేధించుకుని అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు గ్యాస్ నాగరాజు, పలమనేరు పట్టణ ప్రధానకార్యదర్శి గిరిబాబు, గంగవరం మండల ఎస్సీసెల్ నాయకులు రవి, రెడ్డెప్ప మాట్లాడారు. 'పలమనేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నువ్వు ఏం పీకావ్' అంటూ దళిత నాయకులు ప్రశ్నించారు. దళిత ఆశావర్కర్ ఉద్యోగం పీకేసిన ఘనత నీది అని, క్వారీ పీక్కున్న ఘనత నీది.. అని ధ్వజమెత్తారు. పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు, ఆర్బీసి కుట్టి, సుబ్రమణ్యం గౌడ్, ఖాజాపీర్,మదన్, చిన్ని, నారాయణ, గిరిధర్ గోపాల్, లోకేష్, రాజేష్, శ్రీనివాసులు, నాగరాజురెడ్డి, గణేష్, నాగరాజు పాల్గొన్నారు.

రామకుప్పం : కుప్పం నియోజకవర్గంలో వైసీపీ నేతలు అవలంభిస్తున్న తీరును మార్చుకోవాలని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామకుప్పం వారు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ... వివేకాహత్యపై కదులుతున్న మార్పులకు చంద్రబాబు, లోకేష్‌లపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సోమవారం కుప్పం పట్టణంలో తమ అధినేత, యువ నాయకుడు చంద్రబాబు నాయుడు, లోకేష్‌ల దిష్టి బొమ్మలను దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వైసిపి అరాచకాలు, దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధిచెప్తారన్నారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడుని లక్ష ఓట్ల మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి నరసింహులు, యువత అధ్యక్ష ,కార్యదర్శులు విశ్వనాథ, వెంకటాచలం, నేతలు రామ్మూర్తి, రామకష్ణప్ప, మనోహర్ పాల్గొన్నారు.

రామకుప్పంలో..

అభివృద్ధికి అండగా నిలవండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వి.కోట: రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమపథంలో ముందుకు నడిపిస్తున్న రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ పిలుపునిచ్చారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ముధరందొడ్డి పంచాయతీ పరిధిలోని నడిపేపల్లి హరిజనవాడ, ఎగువ నడిపేపల్లి, దిగువ నడిపేపల్లి, చిన్నాగనపల్లిగ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నవరత్నాల పేరిట అమలు పరచడంలో దేశానికి జగనన్న ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. దళిత, మైనార్టీల పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ప్రభుత్వంలో ఆ వర్గాలకు సముచిత స్థానం కల్పించి అనేక సంక్షేమ పథకాలు వారి అభివద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలియజేశారు. అనంతరం ప్రజలు నుంచి అందిన పలు ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీంఖాన్, సింగిల్ విండో అధ్యక్షులు గోపిరెడ్డి, శ్రీరాములురెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్, సర్పంచ్ దామోదర్, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలతోనే గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: సంక్షేమ ఫలాలతోనే గ్రామాల అభివద్ధిని సాధ్యమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు అన్నారు. మంగళవారం మండలంలోని జిల్లేడుపల్లి సచివాలయం మంగళపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఇన్చార్జ్ ఎంపిడిఓ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో చెప్పిన విధంగా ప్రతి పేదవాడు అభివద్ధి చెందాలని ఉద్దేశంతో నవరత్నాలని అభివద్ధి చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్, ఎంపీటీసీలు శంకర్‌రెడ్డి, హేమచంద్ర, తహశీల్దార్ బెన్‌రాజ్, ఏఈలు గుణశేఖర్‌రెడ్డి, తనికెవెల్ కిషోర్, శ్రీధర్, ఎంఈఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'కు విశేష స్పందన: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- ఐరాల: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి ప్రజల నుండీ విశేష స్పందన లభిస్తున్నట్లు పూతలపట్టు ఎంఎల్ఏ ఎంఎస్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి నియోజకవర్గ కార్యాయలంలో మా నమ్మకం నువ్వే జగన్ కోటి గృహాలను పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తి చెందుతూ జగన్ ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జగన్ తిరిగీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. మండల కన్వీనర్లు బుజ్జిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పరమేశ్వరెడ్డి, మనోహర్‌రెడ్డి, జేకే రవి, నేతలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎంబీఏ, ఎంసీఏ సెమిస్టర్ పరీక్షలు

ప్రజాశక్తి- గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఎంబీఏ, ఎంసీఏ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాలను రిజిస్టర్ ఎకె.వేణుగోపాల్ రెడ్డి సందర్శించారు. పరీక్షా కేంద్రాలకు స్వయంగా వెళ్ళి పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు, నిర్వహణలను గురించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైస్‌ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డాక్టర్ ఎకె.వేణుగోపాల్ రెడ్డి పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు పూర్తైన వెంటనే త్వరితగతిన పరీక్షా ఫలితాలు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, ఎగ్జామ్స్ డీన్ ఆచార్య అరవింద్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

చిత్తూరు డెయిరీ కార్మికుల

బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు డెయిరీ కార్మికుల జీత బకాయిలు వెంటనే చెల్లించాలని చిత్తూరు డెయిరీ కార్మిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు జరిగిన పాదయాత్రలో చిత్తూరు డెయిరీ కార్మికులకు జీతాలు ఇప్పిస్తానని, చిత్తూరు డెయిరీని పునఃప్రారంభిస్తానని హామీ ఇచ్చారని, కానీ వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కార్మికులకు జీతాలు ఇవ్వాలని మద్దతు ఇస్తున్నప్పటికీ కార్మికులకు జీతాలు చెల్లించలేదని తెలిపారు. ఇప్పటికే ఎంతోమంది కార్మికులు అనారోగ్యంతో, మరి కొంతమంది కుటుంబాన్ని పోషించలేక ఆత్మహత్య చేసుకుని కార్మికులు చనిపోయారని ఇప్పటికీ 101 మంది కార్మికులు ఎటువంటి పరిహారం అందకవారి పరిస్థితి ఆత్మహత్యే శరణ్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు డెయిరీ స్థానంలో అమూల్ డెయిరీని ప్రభుత్వం ప్రారంభిస్తున్న సందర్భంగా కార్మికుల జీతాలు చెల్లించి తర్వాత అమూల్ డెయిరీని ప్రారంభించాలని హెచ్చరించారు. చిత్తూరు డెయిరీ కార్మిక నాయకులు జానం గంగిరెడ్డి, జి.వెంకటరమణ, పిడి కుమార్, వీ.రవి, చంద్రశేఖర్, కే.బలరాం, చిన్నస్వామి, వేలాయుధం, వాల్టర్, ధనరాజ్, రాజేంద్ర, శాంతకుమారి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లే కీలకం

ప్రజాశక్తి- కార్వేటినగరం: గ్రామాల అభివద్ధికి సర్పంచులే కీలకమని మండల పరిషత్ అధ్యక్షురాలు ఆర్.లత బాలాజీ అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీ ప్రథమ పౌరులు సర్పంచులు ఆ గ్రామ పంచాయతీ అభివద్ధికి కీలకమని కొనియాడారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని సూచించారు. మండలంలోని 22 పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులను శాలువలు కప్పి, ప్రసంశా పత్రాలు అందించి ఘనంగా సన్మానించారు. మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ క్రిష్ణయాదవ్, రాష్ట్ర యువతఅధ్యక్షుడు ధనంజయరెడ్డి, మండల కోప్షన్మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి ఎంపీడీవో మోహనమురళీ, ఈవోపీ ఆర్డీ లక్ష్మీపతి పాల్గొన్నారు.

లోకోస్ యాప్‌లోనే సంఘాల పూర్తి లావాదేవీలు

డిఆర్‌డిఎ పీడీ తులసి

ప్రజాశక్తి -పలమనేరు: జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలతోపాటు సమగ్ర వివరాలను క్రోడీకరించే విధంగా రూపొందించిన లోకోస్ యాప్ సేవలను విస్తతం చేయాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. మంగళవారం పలమనేరులోని మండల సమాఖ్య సమావేశంలో జిల్లాలో రెండవవిడతగా 11 మండలాలకు చెందిన ఎసిలు, ఏపీఎంలు, సీసీలకు లోకోస్ యాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ.... రాష్ట్రంలోనే ఈయాప్ అంకురార్పణ చిత్తూరు జిల్లాలో జరిగిందని చెప్పారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ ఊపొందుకున్న తరుణంలో విధిగా స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాల కోసం ఈ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా మండల స్థాయిలో ఏపీఎంలు సీసీలు దీనిపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అందుకోసమే ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల పేపర్ లెస్ తరహాలో సమగ్ర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చన్నారు. సంఘాల పుట్టుపూర్వోత్తరాలు, ఆర్థిక లావాదేవీలు, డిఆర్‌డిఏ ద్వారా ఇచ్చిన రుణాలు, వాటిని సంఘ సభ్యులు ఎలా సద్వినియోగం చేసుకున్నారు, సంఘాల బ్యాంకు ఆర్థిక లావాదేవీలు, రుణాల రికవరీ, ఆర్థిక కార్యక్రమాలు, సంఘాలకు పలు పథకాల ద్వారా అందున్న లబ్ధి, సంఘాల జీవనోపాదులు, సంఘ సభ్యుల రికార్డులు, పుస్తకాల నిర్వహణతో పాటు అన్ని సమగ్ర వివరాలను ఈ యాప్‌లో నిక్షిప్తం చేయాల్సి ఉందన్నారు. దీనివల్ల జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాల సమగ్ర వివరాలను సులభతరంగా తెలుసుకునే అవకాశం ఉందని కావున ఏపీఎంలు సీసీలు ఈయాప్ వినియోగంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏపీఎంలు సీసీలు ఈ యాప్‌పై మండల గ్రామస్థాయిలో సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈశిక్షణ తరగతులను ఏపీఎంలు, సీసీలు సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సందేహాలు ఉన్న నివత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మిగతా మండలాలకు సంబంధించి ఏపీఎంలు సీసీలకు దశలవారిగా దీనిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నారు. డిపిఎం వెంకటేష్, ట్రైనర్ శంకర్, 11 మండలాలకు చెందిన ఎసి, ఏపిఎంలు సీసీలు పాల్గొన్నారు.

కూలీలకు పనులు కల్పించడంలో లక్ష్యాన్ని చేరుకోవాలి

ప్రజాశక్తి- పుంగనూరు: ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించడంలో లక్ష్యాన్ని చేరుకునేందుకు అందరూ కలిసి కషి చేయాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని అన్నారు. స్థానిక పంచాయతీరాజ్ అతిధిగహ ఆవరణంలో మంగళవారం సామాజిక తనిఖీ బహిరంగ సభను ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. పిడి మాట్లాడుతూ గ్రామాల్లో వలసలను నివారించి కూలీలకు స్థానికంగానే పనులు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఈ పథకంలో జాబ్‌కార్డు కలిగి ఉన్న ప్రతివ్యక్తికి ఏడాదిలో వంద రోజులపాటు పని కల్పిస్తారని, ఈ పథకంలో చేపట్టే పనులు, కూలీలకు చేసే చెల్లింపులు పారదర్శకంగా ఉండేలా ప్రభుత్వం ఉపాధి పనులపై ప్రతి ఏడాది సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నదని తెలిపారు. ఒక ఆర్థిక సంవత్సరంలో ఎన్ని పనులు చేపట్టారో వాటిని క్షేత్రస్థాయిలో తనిఖీ బందాలు పరిశీలిస్తారని, అనంతరం మండలస్థాయిలో ప్రజావేదికసభ నిర్వహించి సామాజిక తనిఖీపై గ్రామాలవారీగా నివేదికలను ప్రజాప్రతినిధుల సమక్షంలో చదివి వినిపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి అంబుడ్స్ మెన్ పద్మజ, ఏపీడి వరప్రసాద్, ఏపీవో శ్రీనివాసులు, ఎంపీడీవో రాజేశ్వరి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రారెడ్డి యాదవ్, సచివాలయ సిబ్బంది పంచాయతీ, సెక్రటరీలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మలేరియాను అంతం చేద్దాం..

గంగాధరనెల్లూరులో..

ప్రజాశక్తి- యాదమరి: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ దోమకాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా జర్వాలు వస్తే వెంటనే స్థానిక పిహెచ్‌సిలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీపత్తి, నిర్మలమ్మ, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు. కె.గొల్లపల్లె ఉన్నతపాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు త్రివేణి, భాస్కర్‌రెడ్డి, కనకాచారి, మదన్ మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, భారతి, అరుణ, ఉష, ఎంఎల్‌టిసి నిర్మల పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలో తూగుండ్రం, గంగాధరనెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మంగళవారం డాక్టర్లు దుర్గాదేవి, దివ్య ,యునాని డాక్టర్ జావద్ ఖాన్ ఆధ్వర్యంలో పలువురు వైద్య సిబ్బంది కలిసి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పిహెచ్ ఎన్ శాంతి, సిహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్వైజర్లు ధర్మేంద్ర, వరలక్ష్మి, ల్యాబ్‌టెక్నీషియన్ మహేష్‌కుమార్, ఫార్మాసిస్ట్ రజియా సుల్తానా, స్టాఫ్‌నర్స్ స్వర్ణలత, ఆరోగ్య వైద్యాధికారి రాజేంద్రప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: మండల ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజా ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎం.రాజేశ్వరి, పిహెచ్ఎన్ పార్వతమ్మ, పంకజ, అరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమల: పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య భద్రత, అవగాహనతోనే సమాజంలో ప్రజలు వ్యాధులనుంచి దూరంగా ఉండొచ్చునని సోమల వైద్యాధికారి జయసింహ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ కూడలి వరకు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. చెరుకు వారి పల్లి వైద్య అధికారిని గిరీష ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా తాటిగుంటపాలెం గ్రామం నందు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అంటువ్యాధులు రాకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలని అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేషణ అధికారి ఉదయ భాస్కర్, నీలకంఠ, జానకి, భాగ్యలక్ష్మి ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకుప్పం: గ్రామాల్లో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం విజాలాపురం ప్రాథమిక ఆసుపత్రి పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్ బాలు, ఏఎన్ఎంలు శైలజ, సుకన్య, అశ్వత పాల్గొన్నారు.

రామకుప్పంలో..

వైద్య, ఆరోగ్యశాఖలో సంస్కరణలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖలో పలు సంస్కరణలు చేపట్టడం జరుగుతోందని అందుకు అనుగుణంగా మెడికల్ ఆఫీసర్లు వైద్య,ఆరోగ్యశాఖ సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ ప్రకాశం, డిసిహెచ్ఎస్ డాక్టర్ నాయక్, మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సత్వర వైద్యసేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖను బలోపేతం చేస్తూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పనపై డాక్టర్లు, సిబ్బంది నియామకంపై దష్టి సారించిందని అన్నారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాల్లో భాగంగా చిన్నపిల్లలు, కిషోర బాలికలు, గర్భవతులలో రక్తహీనతను తగ్గించేందుకు మెడికల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలోగల అంగన్వాడీ టీచర్లు ఆశవర్కర్లతో సమన్వయం చేసుకొని పనిచేయాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలో గల చిన్నపిల్లలు, గర్భవతులు, బాలింతల ఆరోగ్యసంరక్షణ సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అధికారులు మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

రిపేరైన బోరు.. తాగడానికి లేవు నీరు..

బోరు వద్ద పైపులు బయటకు తీసి ఉంచిన దశ్యం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం నెల్లిమంద పంచాయతీ బురుజుపల్లి గ్రామంలో తాగునీటి సరఫరా చేసే బోరు మోటారు వారం రోజుల క్రితం మరమ్మతుకు గురైంది. దీంతో పంచాయతీ వారు బోరు మోటార్‌ను బాగు చేయించేందుకు బోరులో నుండి పైపులు,కేబుల్ బయటకు తీసి ఉంచారు. అయితే దాదాపు 50 కుటుంబాలు కలిగిన గ్రామంలో వారం రోజులుగా తాగునీటి సరఫరా లేకపోవడంతో మహిళలు బిందెలు చేతబట్టి సమీపంలోని వ్యవసాయబోరు మోటార్ల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. పంచాయతీ వారు వెంటనే స్పందించి బోరు మోటారు బిగించి తాగునీటి సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చప్పిడిపల్లి సర్పంచ్‌కు అభినందనలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: జిల్లా కలెక్టర్ షన్మోషన్, జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు చేతుల మీదుగా పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని చప్పిడిపల్లి పంచాయతీ సర్పంచ్ విజయ ప్రకాష్ అవార్డు అందుకున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ఎప్పటికప్పుడు కేత్రస్థాయిలో లబ్దిదారులకు అందించినందుకు గాను అవార్డు అందుకున్నట్లు సర్పంచ్ విజయప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కి పలువురు అభినందనలు తెలిపారు.

జిల్లా ఉత్తమ సర్పంచ్‌గా ఏకాంబరం

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని పెద్దకాల్వ సర్పంచ్ ఏకాంబరం జిల్లా ఉత్తమ సర్పంచిగా ఎంపికయ్యారు. జాతీయ పంచాయతీ రాజ్ వేడుకల కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం చిత్తూరులో కలెక్టర్ షన్మోహన్, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు చేతుల మీదుగా ఏకాంబరం జిల్లా ఉత్తమ సర్పంచ్‌గా ప్రశంసా పత్రం, మెమొంటోలను అందుకున్నారు. ఈసందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి, ఈఓపిఆర్డి శివయ్య ఉత్తమ సర్పంచ్ ఏకాంబరంకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

సంక్షిప్త వార్తలు

పేకాట స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మంలంలోని పేకాట స్థావరంపై వెదురుకుప్పం పోలీసులు మంగళవారం దాడి చేశారు. పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. ఎస్ఐ లోకేశ్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని సంతబైలు గ్రామసమీపంలోని అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు అందిన రహస్య సమాచారం మేరకు దాడి చేశారు. ఈ దాడిలో మండలానికి చెందిన ఆరుగుని అదుపులోకి తీసుకున్నారు. ఐదుసెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం సీజ్ చేశారు. ఎస్ఐ కేసు నమోదు చేసి పేకాటరాయుళ్లను బుధవారం కోర్టులో హాజరు పరచనున్నారు. వారి వద్ద నుంచి రూ.4150లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

యాదమరికి 1281 సర్వేరాళ్లు

ప్రజాశక్తి- యాదమరి: మండలానికి వైయస్సార్ జగనన్న రీసర్వే రాళ్ల 1281 వచ్చాయని తహశీల్దార్ వై.చిట్టిబాబు తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈసర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే పూర్తి అయిన కొట్టాలం గ్రామానికి 1281 రాళ్లు వచ్చిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే రాళ్లు నాటే ప్రక్రియను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోజుకు వంద రాళ్లను నాటాలని ఆదేశించారు. గ్రామాల్లో భూసమస్యలు తలెత్తితే వెంటనే తమ దష్టికి తీసుకురావాలని, భూసర్వేలో సమస్యలు తలెత్తకుండా సర్వేయర్ ముందుకెళ్లి సర్వే చేసిన ప్రతిఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు.

పిచ్చిగాండ్లపల్లిలో 104 వైద్యసేవలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పిచ్చిగుండ్లపల్లి గ్రామంలోని ప్రజలు 104 సేవలు సద్వినియోగం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అరుణ, వైద్యసిబ్బంది, 104 సిబ్బంది గ్రామంలోని ప్రజలకు బిపి, షుగర్ వంటి పరీక్షలు చేసి మందులు అందజేశారు.గర్భిణులకు పలు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుక శంకర్‌రెడ్డి, వాలంటీర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్యపల్లి గ్రామపంచాయతీ మొరవలో ఆదివారం కురిసిన వర్షానికి గోపాలయ్య ఇంటిపైన రేకులు పడిపోయాయి. దీంతో వారి కుటుంబ ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించి జనసేన నియోజకవర్గ నాయకులు డాక్టర్ యుగంధర్ పొన్న పరామర్శించారు. అనంతరం వారికి అవసరమైన బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. వారి వెంట మండల అధ్యక్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు గోపతి శెట్టి, సతీష్, యతీశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీల శ్మశాన స్థలం ఆక్రమణలపై

తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి- యాదమరి: మహవీర్ యానాది కాలనీ వాసులు మాగ్రామంలోని శ్మశాన స్థలఆక్రమణలు తొలగించండని తహశీల్దార్ వై.చిట్టిబాబుకు వినతిపత్రం అందించారు. మంగళవారం మాదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మహవీర్ యానాది కాలనీ గ్రామస్తులు తమ గ్రామంకు చెందిన స్మశాన స్థలం ఆక్రమణల గురైందని, స్మశాన స్థలం అనుకొని భూమి ఉన్న కొంతమంది స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని, దాన్ని సర్వేచేసి ఆక్రమణలు తొలగించాలని తహశీల్దార్‌కు విన్నవించారు. స్పందించిన తహశీల్దార్ వెంటనే స్మశాన స్థలంలో ఆక్రమణలు తొలగించాలని మాదిరెడ్డిపల్లి రెవెన్యూ వీఆర్వోను ఆదేశించారు.

పొలాల్లో కరెంట్ తీగలు అమర్చితే జైలుకే..

ప్రజాశక్తి - రామకుప్పం: మండలంలో వ్యవసాయ రైతులు తమ పొలాల్లో విద్యుత్ తీగలను ప్రభుత్వ అనుమతులు లేకుండా అమర్చితే చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కేసుల నమోదుచేసి జైలుకు పంపుతామని కుప్పం గ్రామీణ సీఐ రియాజ్ అహ్మద్ ఆదేశాలతో ఎస్ఐ కష్ణయ్య తెలిపారు. విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం వలన మానవాళికి, జంతువులకు గాని ఏదైనా ప్రమాదం జరిగితే పొలం యజమానిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

మండలానికి చేరిన యూనిఫాం

ప్రజాశక్తి -సోమల: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలో భాగంగా యూనిఫామ్‌లు మంగళవారం మండలానికి చేరుకున్నాయి. మండలంలోని 58పాఠశాలల్లో చదువుతున్న 3600మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కింద యూనిఫాం మండలానికి చేరుకున్నాయని సిఆర్పి సోమశేఖర్ తెలిపారు. వీటిని సోమల ఉన్నత పాఠశాలలో భద్రపరిచి త్వరలో విద్యార్థులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: 1998 డిఎస్సీ అభ్యర్థులకు ఉపాధ్యాయులుగా ఉద్యోగం ఇవ్వడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపిడిఓ ఆఫీసులో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.రెడ్డప్ప, ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ, ఎంఈఓ సాయిలీలను ఉపాధ్యాయులుగా నియమితులైన వారు శాలువ కల్పి సన్మానించారు. కార్యక్రమంలో కొత్తగా ఉద్యోగాలు పొందిన 13 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునిరాజుల యాదవ్‌కు ఘనసన్మానం

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత మునిరాజుల యాదవ్‌ను జిల్లా టిడిపి యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, పార్లమెంటు టిడిపి కార్యవర్గ కార్యదర్శి కష్ణనాయుడులు ఘనంగా సన్మానం చేశారు. జ్యోతి రెడ్డి, మోహన్ నాయుడు, మాధవరెడ్డి, వెంకటేష్ యాదవ్, వరదరాజుల యాదవ్ పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీపై శిక్షణా కార్యక్రమం

ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గస్థాయి ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ శిక్షణా కార్యక్రమాన్ని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబు నాయుడు మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆర్‌టిఎస్, టిడిపి యాప్, టెలిగ్రాఫ్ యాప్ సాఫ్ట్వేర్ ఏవిధంగా ఉపయోగించుకోవాలి, ఓటర్ వెరిఫికేషన్, డోర్ టుడోర్ మాఫింగ్, బాట్‌ఆన్ బోర్డింగ్ అవ్వడానికి కావల్సిన సహకారాన్ని ప్రత్యక్షంగా అందించడానికి ఈశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ఇంటింటా సర్వే..

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని మొండి వెంగనపల్లి పంచాయతీలో మంగళవారం ఇంటింటి సర్వే (హౌస్ మ్యాపింగ్), ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని వెదురుకుప్పం క్లస్టర్ ఇన్చార్జి పి.మోహన్ మురళి ప్రారంభించారు. పూర్తిస్థాయిలో హౌస్ వెరిఫికేషన్ ఓటర్ వెరిఫికేషన్ నూరు శాతం పూర్తి చేయడం జరిగిందని మోహన మురళి తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - PILER

O.S.No. 172/2022

Sri L.Gurappa Naidu. ...Plaintiff

Vs

Sri G.Mallikarjuna. ...Defendants

SUMMONS TO DEFENDANT

Sri G.Mallikarjuna, S/o Late Venkatamaiah, residing at Door No.3-51, Obulavaripalli, H/o Ganugachintha Village, Rompicherlla Mandal, Chittor District.

Sir,

Please take summons that the above plaintiff filed the above suit O.S.No.172/2022 against you for recovery of money basing on the promissory note executed by you in favor of the plaintiff and the above case is posted to 27.04.2023 at 10.30 A.M. for your appearance before the above court either in person or through an advocate and file your objections if any. Otherwise the matter will be decided ex-parte.

//By order of the Court//

C.NAAGARAJA

Advocate for plaintiff

PILER-517 214. Mobile No.9441109308.

IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE : PILER

O.S.No. 14 of 2016

Vangimalla@ Devara Reddeppa Reddy. ...Plaintiff

Vs

Vangimalla@Devara Bojji Reddy and others. ...Defendants

SUMMONS TO D-8,9,11 AND 12

To

D-8. Kathi Eswaramma, W/o.Eswaraiah, aged about 35 years, Hindu, residing at Kuravapalle, Sodum Post and Mandal, Chittor District.

D-9.D.Sivasankar, S/o Gangulaiah, aged about 42 years, Hindu residing at Kathivaripalle, Kalakada Mandal, Chittor District.

D-11. S.Swathi, W/o. Balakrishnama Raju, aged about 57 years, Hindu, residing at Kordivaripalle, Pulicherla Mandal, Chittor District.

D-12. S.Sankaramma, W/o.Jayasimha Raju, aged about 59 years, Hindu, residing at Kordivaripalle, Pulicherla Mandal, Chittor District.

పై కనిన నెంబరు దావాలోని వాది దావా షెడ్యూలు దాఖలా స్థిరాస్తి నందు బాగపరిష్కారపు దావా పై కోర్టు నందు దాఖలు చేసి యుండి ఉందున దావాలోని D-8, D-9, D-11, D-12 ప్రతివాదులు అయిన మీకు సమను జారీ చేయుటకు గాను వాయిదా 28.4.2023 వేసివున్నారు. కావున సదరు వాయిదా 28.4.2023 రోజున ఉదయం 10.30 ని॥ పై కోర్టు నందు హాజరయి మీకు ఆక్షేపణలున్న ఎడల తెలుపుకొనవచ్చును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది. కానంతట మీ పరం ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా : 28.4.2023

//By order of the Court//

టి.నిరంజన్, B.A.,B.L.,

న్యాయవాది, పీలేరు.